
5లో

## మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్‌కు ఘన సన్మానం




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 09-1-2026 | పేజీలు : 10



2లో

## పనికిరాని కాంగ్రెస్..

# దేశానికి రక్ష మోడీ మోనార్క్

,, పనికిరాని కాంగ్రెస్,,,, దేశానికి రక్ష మోడీ మోనార్క్,,,,

ఇంటింటికి వెళ్లి బిజెపి కార్యకర్తలు ఓటర్లను ఆకట్టుకోవాలి,,,,

,, కమలంపువ్వు గుర్తు రామాయంపేటలో గతంలో వికసించింది,,,,

ప్రజల మనసుల్లో కమలం పువ్వు నాటుకొని ఉంది,,, , నిలబడితే విజయం మనదే,,,,

,, కష్టపడితే రామాయంపేట మున్సిపాలిటీ బీజేపీ వశ ము,,,,,

మెదక్ పార్లమెంటరీ ఎంపీ రఘునందన్ రావు,,




2లో

# రహదారిపై అగమ్యగోచరంగా.. చెట్లు



## జిల్లా స్థాయి కబడ్డీలో ప్రథమ బహుమతి

కౌడిపల్లి, జనవరి 8 (ప్రజా జ్యోతి): మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 29 పీఎం శ్రీ (గ్రావీ వాఎ=×) పాఠశాలల విద్యార్థులతో మెదక్ జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో కౌడిపల్లి మండలానికి చెందిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లా స్థాయిలో కౌడిపల్లి పాఠశాల గౌరవాన్ని పెంచారు. అండర్‌ఉ17 విభాగంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కౌడిపల్లి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని గెలుపొందారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం విజేతలైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు విజయకృష్ణను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ విజయం పాఠశాలకే కాకుండా మండలానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కూడా కౌడిపల్లి విద్యార్థులు మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వడ్డెర ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

### వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్



కొల్చారం (ప్రజాజ్యోతి )జనవరి 8 : జనవరి 11న రానున్న వడ్డెర ఓబన్న జయంతిని వడ్డెర సమాజమంతా ఏకమై ఘనంగా నిర్వహించాలని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. బుధవారం తన నివాస గృహం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడ్డెర ఓబన్న స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని వడ్డెర జాతి ఉనికిని వెలుగులోకి తెచ్చిన తేజోమూర్తి అన్నారు. సమాజంలో ఎంతోమంది వీరుల జయంతి వర్ధంతి ఉత్సవాలకు పాల్గొన్నామని, అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని వడ్డెర సమాజం జనవరి 11న వడ్డెర ఓబన్న జయంతి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించాలని కోరారు. ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడ్డ వడ్డెర సమాజం ఓబన్న వంటి వీరులను సంస్మరించుకుంటూ ఏకతాటిపై నిలిచి అభివృద్ధిలోకి వచ్చే విధంగా అందరం కలిసి నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లా నాయకులతో పాటు కొల్చారం మండలం వడ్డెర సంఘం అధ్యక్షులు జర్పటి రాజు,మెదక్ జిల్లా వడ్డెర సంఘం దుర్గా సాయిలు, వల్లపు శీను, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోల్పోయిన బిఆర్ఎస్

రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 8,,,, టిఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ గా మారి ప్రజల మనసులో నుండి మట్టిలో కలిసిపోయిందని దానికి ఆదుకునే నాధుడే లేదని మెదక్ పార్లమెంటరీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు రామాయంపేట పట్టణంలోని ఉమ్మడి మండలాల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శారద లాడ్జ్ అపార్ట్మెంట్లో బిజెపి కార్యకర్తల ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు పట్టణంలో ఎక్కడి వేసిన గొంగడి అలాగే ఉందన్నారు కనీసం సిసి రోడ్లు కూడా వేయలేదని ఎక్కడ అభివృద్ధి కోసం పునాది రాయి కదిలించలేదని ఆయన విమర్శించారు పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న పద్మ దేవేందర్ రెడ్డి పదవిని అనుభవించడమే కాకుండా ఎటువంటి అభివృద్ధికి ఆమె పాటుపడలేదు అన్నారు మంత్రి హరీష్ రావు రామాయంపేట ను దత్తత తీసుకుంటా అభివృద్ధి చేస్తా అని ప్రగల్ పాలు పనికి చేసింది ఏముందని సిద్దిపేటలో కోమటి చెరువును అభివృద్ధి చేశాడు కానీ రామాయంపేట మల్లెచెరువును మురికిగా మార్చాలని ఆయన విమర్శించారు కనీసం డిగ్రీ కళాశాలను కూడా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో తీసుకు రాలేదని ఆయన అన్నారు ఆర్డీవో కార్యాలయాన్ని వేశారని అందులో ఆర్డిఓ అటెండర్ కూడా లేదు అన్నారు ఇలా ఇన్నాళ్లు మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీ గురించి పతి వార్డులో 50 ఇండ్లకు ప్రచారం చేస్తే చాలు అన్నారు ఇక కతం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఐదు సంవత్సరాలు పాలించే శక్తి లేదన్నారు ఎందుకంటే కాంగ్రెస్ వాళ్ళే అతని 10 నుండి దించేస్తారన్నారు ఎదుటి పార్టీ వాళ్లు ఆయనను విమర్శిస్తుంటే కనీసం ఎమ్మెల్యేలు కూడా మాట్లాడడం లేదన్నారు కొందరు మంత్రులు బహిరంగంగానే తమ పార్టీ ముఖ్యమంత్రిని వాళ్లే విమర్శిస్తున్నారని ఆయన అన్నారు దేశంలోనే మూడు రాష్ట్రాలలో అధికారం ఉన్న కాంగ్రెస్ మళ్లీ ఎన్నికల వరకు భూస్థాపితం అవుతుందన్నారు ఏమాత్రం కూడా అభివృద్ధి చేయరు కూడా చేయరని కుమ్ములాటలతోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి పీఠం కోసం పోరాడుతుంది ప్రజలు ఏం పట్టించుకుంటారని అందుకే ఓటరుకు కాంగ్రెస్ కథ కంచికి పోయిందని తెలియజేస్తే బిజెపికి ఎదురు లేదన్నారు బిజెపి బిజెపిని ఎదుర్కునే దమ్ము కాంగ్రెస్కు గాని బి ఆర్ఎస్ గాని లేదన్నారు దేశం కోసం ఎటువంటి సుఖాలు లేకుండా నిరంతరం పనిచేస్తున్న మోడీ ఇప్పటివరకు 75 సంవత్సరాలు ఉండి కూడా అలసిపోని నీ ప్రాంతాల్లో కూడా ఆయన అన్నిటికి తానే సేవలు చేస్తున్నాడు అన్నారు గతంలో బిజెపికి 42 సంవత్సరాల క్రితమే కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేను గెలిపించడం జరిగిందన్నారు రామాయంపేట ప్రజల మనసులో కమలం పువ్వు వికసిస్తుందని వికసించి ఉందని నాయకులు కార్యకర్తలు కష్టపడి పార్టీ గురించి ప్రచారం చేస్తే రామాయంపేట మున్సిపాలిటీ కార్యవర్గం విజయం సాధిస్తుందన్నారు జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ నరసింహారెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి మండల బిజెపి అధ్యక్షుడు నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శులు మన్నే ప్రవీణ్ అక్కల అనిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు బిజెపి సీనియర్ నాయకులు జంగంపల్లి శంకర్ గౌడ్ వేముల సీతారాములు చింతల శేఖర్ దామోదర్ రావు ఉమ్మడి మండల సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రహదారిపై అగమ్యగోచరంగా.. చెట్లు

### (రోడ్డుపైకి విస్తరించిన వృక్షలు.. వాహనదారులకు అవస్థలు)

### ప్రమాదాలు జరగకముందే స్పందించాలని స్థానికుల డిమాండ్



నర్సాపూర్/కౌడిపల్లి, జనవరి 08 (ప్రజాజ్యోతి) మండల పరిధి రాజీపేట గ్రామం నుండి వెంకట్రావుపేట్ జాతీయ రహదారికి చేరుకునే మార్గం కత్తిమీద సాములా మారింది. ఈ మార్గంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో రహదారిపైకి భారీగా వృక్షలు విస్తరించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సబ్ స్టేషన్ ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న భారీ వృక్షల కారణంగా సబ్ స్టేషన్ ఉనికి పూర్తిగా కనుమరుగైంది.

## కనిపించని ఎదుటి వాహనాలు

సబ్ స్టేషన్ లోపలి నుండి వాహనాలు రోడ్డుపైకి వచ్చే క్రమంలో ఈ చెట్లు అడ్డుగా ఉండటంతో రహదారిపై వెళ్లే ఇతర వాహనాలు డ్రైవర్లకు ఏమాత్రం కనిపించడం లేదు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడం కష్టతరంగా మారుతోంది. ఈ అస్పష్టత కారణంగా ఏ క్షణంలోనైనా ఘోర ప్రమాదాలు జరిగే అవకాశముందని ఈ మార్గంలో ప్రయాణించే వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నిర్లక్ష్యం వీడి.. చర్యలు చేపట్టాలి

విద్యుత్ శాఖకు సంబంధించిన సబ్ స్టేషన్ ఆవరణలో మరియు రహదారిని ఆనుకుని ఉన్న చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. భారీగా పెరిగిన కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదాలు సంభవించే అవకాశం కూడా ఉందని, తక్షణమే అటవీ లేదా విద్యుత్ శాఖాధికారులు స్పందించి ఆ వృక్షలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అధికారులకు విన్నపం

"ఈ రోడ్డుపై నిత్యం రెండు అంకెల సంఖ్య గల వాహనాలు తిరుగుతుంటాయి. సబ్ స్టేషన్ లో నుండి బయటకి వచ్చే క్రమంలో చెట్లు అడ్డుగా ఉండటంతో వాహనాలు ఒకదానికొకటి తగిలేలా వస్తున్నాయి. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి 'ప్రాణనష్టం' సంభవించక ముందే ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు



# పకడ్బందీగా పక్క ప్రణాళికతో మున్సిపల్ ఎన్నికలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 08: పకడ్బందీగా ,పక్క ప్రణాళికతో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.

మెదక్ మున్సిపల్ ఎన్నికల ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పకడ్బందీగా మున్సిపల్ పక్క ప్రణాళికతో నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్, కాంటింగ్ కేంద్రాల్లో ఉండవలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్‌లో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

## కొడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్



కొడిపల్లి, జనవరి 8 (ప్రజా జ్యోతి): కొడిపల్లి గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, మురికి కాలువలు, చెత్త కుప్పలను తొలగిస్తూ చేపడుతున్న పనుల పురోగతిని ఆయన సమీక్షంచారు.

గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. చెత్తను రోడ్లపై గానీ, కాలువల్లో గానీ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని గ్రామస్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. శ్రీనివాస్, ఎంపీఓ రామారావు, పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశం, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు లక్ష్మ, శరత్ కుమార్, బచ్చలి నాగరాజ్, కరోబార్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం 2026 కాలమానిని ఆవిష్కరణ





జహీరాబాద్, జనవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )జహీరాబాద్ పద్మశాలి సంఘం 2026 సంవత్సరం కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక పద్మశాలి భవన్ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. ఈ కాలమానినిని స్థానిక ప్రఖ్యాత వైద్య నిపుణులు పట్నం గిరి, స్థానిక వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బిక్షపతి ఆవిష్కరించారు. కాలమానిని ప్రకారం తిధులు, పండుగలు, స్థానికంగా చేసుకొనే ఉత్సవాలతో రమణీయంగా తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరి మాట్లాడుతూ స్థానిక పద్మశాలి సంఘం సంఘటితంగా ఉండి కార్యక్రమాలు జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మెజారిటీ కుటుంబాలుగా ఉన్న పద్మశాలీయులు రాజకీయ రంగంలోనూ రాణించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి అభిలషించారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్దన్ ముఖ్య అతిథులును దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ రమేశ్, కోశాధికారి రంగా అరుణ్ లు పుష్ప గుచ్ఛాలను అందజేశారు. కార్యక్రమాని కి కార్యనిర్వాహక సభ్యుడు ఎన్నం రఘు వందన సమర్పణ చేయగా సంఘం ఉపాధ్యక్షులు కనుకుంట్ల నర్సిములు, పగిడిమర్రి రాములు, కొండా శివరాజ్, ముఖ్య సలహాదారులు దోమల పండరి పండాలి ప్రభు, పెగడ శ్రీనివాస్, సగ్గం విజయ్, ఇంజ మూరి మల్లేశం, దార మధు, అప్పం శ్రీకాంత్, సగ్గం శ్రీనివాస్, అప్పం శ్రీనివాస్, చిప్ప సత్య నారాయణ, కరదాస్ ప్రేమ్, గుంజిటి విజయ్, సగ్గం చంద్రశేఖర్, గడ్డం పాండులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

## అంగన్వాడిలో అన్నప్రసన్న కార్యక్రమం

## మేల్లూరు గ్రామ సర్పంచ్ రంగారెడ్డి



వెల్దుర్తి ప్రజా జ్యోతి జనవరి 8: వెల్దుర్తి మండలం మేల్లూరు గ్రామంలోని అంగ న్వాడి కేంద్రంలో గురువారం స్థానిక సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారుల కు అన్నప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడికి హాజరైన పిల్లలకు పౌష్టికాహారం అందించి, చిన్న వయస్సు నుంచే ఆరోగ్యవంతమైన ఆహార అలవాట్లు అలవర్చుకోవాలన్న ఉద్దేశంతో అన్నప్రసన్న నిర్వహించినట్లు సర్పంచ్ రంగారెడ్డి తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణపై గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి సమతుల ఆహారం అందేలా నిరంతరం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం అంగన్వాడి టీచర్లు సర్పంచ్ రంగారెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అలరించిన కాంక్రీట్ పడవల పందెం.. విజేతలకు బహుమతుల ప్రదానం





## ముగిసిన జాతీయ స్థాయి కాంక్రీట్ కానో పోటీలు ఉత్కంఠగా సాగిన ఎండ్యూరెన్స్ రేసింగ్

నర్సాపూర్, జనవరి 08 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 'విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో కాంపిటీషన్-2026' రెండవ ఎడిషన్ గురువారం ఉత్కంఠ భరితంగా ముగిశాయి. చివరి రోజు నిర్వహించిన 'ఎండ్యూరెన్స్ రేసింగ్గ పోటీల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన 34 జట్లు ఈ పందేలలో పాల్గొన్నాయి. విద్యార్థి బృందాలు తాము రూపొందించిన కాంక్రీట్ పడవలను నీటిలో దించి, పోటాపోటీగా రేసింగ్‌లో తలపడ్డారు. ముఖ్యంగా ఐఐటీ, ఎన్ఐటీల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంకేతిక నైపుణ్యం, పడవలను నడిపిన తీరు చూపరులను కనువిందు చేసింది.

### సివిల్ విభాగంపై ప్రశంసల జల్లు

ముగింపు వేడుకల్లో శ్రీ విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి. విష్ణు రాజు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ స్థాయి వేడుకను విజయవంతంగా నిర్వహించిన సివిల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. కృష్ణారావును, మేనేజర్ బాపిరాజును, అధ్యాపకుడు సురేష్‌ను మరియు విద్యార్థి వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు మరియు బివిఆర్ఐటి సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీ కోసం కష్టపడే నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ జనవరి 8 (ప్రజా జ్యోతి) బి ఆర్ ఎస్ పార్టీ కోసం కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానాని గురువారం మాజీ సర్పంచ్ లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. నిజం పేట్ మండలం కిషన్ నాయక్ తండ మాజీ సర్పంచ్ సంగి నాయక్ తల్లి, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ కుమారుడు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్ మాజీ సర్పంచులు రాజు, రవీందర్, నాయకులు మల్గొండ, చింటూ నరేష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 8 స్టేట్ సెలక్షన్ లాంగ్ జంప్ విభాగంలో శ్రీ సరస్వతి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థి

హవేలీ ఘనపూర్ (ప్రజా జ్యోతి) జనవరి 08 మండల పరిధిలోని ఫరీద్ పూర్ గ్రామానికి చెందిన జవ్వాజి విజయ్ కుమారుడు 11 తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ అండర్ 8 స్టేట్ సెలక్షన్స్ లాంగ్ జంప్ విభాగంలో శ్రీ సరస్వతి కాన్వెంట్ హై స్కూల్ మెదక్, విద్యార్థి జవ్వాజి రిశాంక్.మెదక్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఈరోజు గెలవడం జరిగింది. తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నాడని జిల్లా యువజన క్రీడా అధికారి మధుసూదన్ సార్ ఒక ప్రకటనలో తెలిపారు.



# హెల్మెట్, సీట్‌బెల్ట్‌పై ఫోకస్

### ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారికి పోలీసుల అభినందన

### తూప్రాన్ సిఐ రంగా కృష్ణ

తూప్రాన్ ప్రజా జ్యోతి జనవరి 8 తూప్రాన్ పట్టణంలో రోడ్ సేఫ్టీ అవగాహన మాసాన్ని పురస్కరించుకుని తూప్రాన్ సర్కిల్ సీఐ రంగ కృష్ణ, ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్న వాహనదారులను గుర్తించి పండ్లు అందజేసి అభినందించారు. నిబంధనలు పాటించే వారిని ప్రోత్సహించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలపాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్టు సిఐ రంగాకృష్ణ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వాహనం నడపాలని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పుగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి, సురక్షిత ప్రయాణానికి దోహదపడే అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు.



# ఏకగ్రీవంగా అందోల్ మండల కురుమ సంఘం ఎన్నికలు

### -అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా గడ్డమీది విఠల్, బాల్ మల్లేశ్

అందోలు, జనవరి08, (ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా అందోలు మండల పరిధిలో కురుమ సంఘం ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. గురువారం పట్టణంలోని కురుమ సంఘం ఆవరణలో మండల పరిధిలోని 25 గ్రామాల కురుమ సంఘం సభ్యులు సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అందోలు మండల కురుమ సంఘం అధ్యక్షులుగా గడ్డమీది విఠల్, ఉపాధ్యక్షులుగా మానెపల్లి భూమయ్య, పన్యాల నర్సింలు కార్యదర్శిగా బాల మల్లేశ్, సహాయ కార్యదర్శి గా డి.అశోక్, కోశాధికారి గా కాడెం శ్రీనివాస్, సలహాదారుగా నవాబు గారి భూమయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా.. పి.మల్లేశం, పి.శివయ్య, ఎం.నారాయణ, ఎన్.మల్లేశం, జి.నారాయణ, ఆ.బోజయ్య, కె.విజయలక్ష్మ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



అందోల్ మండల కురుమ సంఘం యూత్ కమిటీ: అధ్యక్షులుగా.. గొరిల్లా రమేష్, ఉపాధ్యక్షులుగా దాదాయిపల్లి రవిరాజ్, ముస్లాపురం భాగయ్య, కార్యదర్శిగా మల్లేశం, సహాయ కార్యదర్శి గా ప్రవీణ్ కుమార్, కోశాధికారి గా మల్లేశం, సలహా దారుగా కాడెం గోపాల్. కార్యనిర్వాహక సభ్యులుగా.. కె.రమేష్, పి.నర్సింలు, ఎస్.శంకర్, సిఎచ్.యాదయ్య, ఒ.రమేష్ సి.పోచయ్య, సి.శివలీల లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అందోలు మండల కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధి కోసం తామంతా కలిసి సమిష్టి నియాలు తీసుకుంటూ సంఘం అభివృద్ధికై కలిసి కట్టగా కృషి చేస్తామని, ప్రభుత్వం తరుపున అందాల్సిన సహాయ సహకారాలు కురుమ సమాజానికి అందేలా తమ భవిష్యత్తు ప్రణాలిక ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మైనంపల్లి హనుమంతన్నకు ఘన స్వాగతం పలుకుదాం

### చిట్కూల్ మైపాల్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 08: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్న అంటే నేను ఉన్న అనే వ్యక్తి పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ అన్న జన్మదినం సందర్భంగా జనవరి 10 న శనివారం ఉదయం 10:00 గంటలకు మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాల్లకల్ గ్రామ స్టేజ్ వద్ద ఘన స్వాగతం పలకాలని జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ చైర్మన్ చిట్కుల మహిపాల్ రెడ్డి కోరారు. స్వాగతం పలుకగానే అక్కడ నుండి బంగారమ్మ ఆలయం వరకు ర్యాలీ చేరుకొని అక్కడ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుండి కార్ల ర్యాలీగా చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ దుర్గామాత ఆలయం లో పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనంపల్లి హన్మంత్ అన్న అభిమానులు రావాల్సిందిగా మైపాల్ రెడ్డి కోరారు.





## ఉత్తమ గ్రామ అభివృద్ధికి కృషి చెయ్యాలి ఎమ్మెల్యే సోదరునికి నాగూర్(కె) గ్రామస్తుల విన్నపం

నారాయణఖేడ్ జనవరి 8( ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా ఖేడ్ ప్రాంతం లోని కంగ్టి మండలం నాగూర్ కే గ్రామం నాయకులు, కార్యకర్తలు మరియదాపూర్వకంఎమ్మెల్యే సోదరుడు పి చంద్ర శేఖర్ రెడ్డి కి కలిసి తమ గ్రామ సమస్యలను వివరించి ఉత్తమ గ్రామానికి సహాయ సహకారాలు అందజేయాల్సిందిగా వారిని కోరారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటుకు తాను ఎప్పటికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమం లో రాజు పటేల్,అశోక్ పాటిల్,సిద్దప్ప గాడే, బసప్ప గాడే, శరణప్ప పోలీస్ పటేల్, శంకర్ పోలీస్ పటేల్, మాలిపటేల్ సంజీవ్ పటేల్, బీరదర్ శివరాయి, సంగు పటేల్, బకప్ప మాలిపటేల్, సోంనాథ్ పోలీస్ పాటిల్, సంతోష్ మాలిపాటేల్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్‌కు ఘన సన్మానం

కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి8 మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ వార్డ్ సభ్యులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి వాసి, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని చంద్రం కృష్ణ గౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు విశ్వనాథం, హరిశంకర్, కర్నే ఈశ్వర్‌తో పాటు పలువురు పాల్గొని చంద్రం కృష్ణ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాల మధ్యాహ్న భోజన పనిమనిషి నియామకం: సర్పంచ్ వి.పార్వతి



సిర్గాపూర్ జనవరి 08(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని జీవులా తాండ పాఠశాల మధ్యాహ్న భోజన నూతన వర్క్ ని నియమించుటకు సర్పంచ్ వస్లావత్ పార్వతి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల మధ్యాహ్న భోజనం కోసం నూతన వర్కర్ మరిబాయిని సర్పంచ్ విస్లావత్ పార్వతి బాయి నియమించారు. ఆ సమావేశంలోనే పాఠశాలలో మరుగుదొడ్లు లేనందున్న భూమి దాతలను భూమి అడగడం జరిగింది. భూమి దాతలు గంగారం, గోవర్ధన్, మారుతి పాఠశాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పెద్ద మనసుతో అంగీకరించి మరుగుదొడ్ల నిర్మాణం కొరకు స్థలం ఇవ్వడం జరిగింది. భూమి దాతలకు తాండవాసులు, పాఠశాల ఉపాధ్యాయురాలు స్నేహ వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

# హనీ ట్రాప్‌లో పడకండి!

## సోషల్ మీడియా మోసాలకు బలి కావద్దు! రవి గౌడ్.

కల్హే ర్. 8.జనవరి ట(ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ డిజిటల్ ప్రపంచంమనుషులు కలిసే వేదిక,మన భావాలను పంచుకునే మాధ్యమం,మనకు అవకాశాలు అందించే శక్తివంతమైన సాధనం. కానీ అదే డిజిటల్ ప్రపంచం ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు బ్లాక్‌మెయిల్ గ్యాంగ్‌లకుహనీ ట్రాప్ మాఫియాలకు అత్యంత అనుకూలమైన వేటస్థలంగా మారుతోంది. ఉద్యోగులు

వ్యాపారులు రాజకీయఉసామాజిక ప్రముఖులు విద్యార్థులు, యువత కుటుంబ పెద్దలు వయసుతో సంబంధం లేదు వృత్తితో సంబంధం లేదు. ఒక్క తప్పు క్లిక్కొ ఒక్క తప్పు నమ్మకరొ జీవితాన్ని ఊహిరని సమస్యల్లోకి నెట్టే ప్రమాదం ఉంది. హనీ ట్రాప్ అంటే ఏమిటి?హనీ ట్రాప్ అనేది ఒక వ్యక్తిని ఆకర్షణ, భావోద్వేగాలు, నమ్మకం ద్వారా బంధించి,తర్వాత డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేసేపూర్తిగా ప్లాన్ చేసిన డిజిటల్ మోసం వారు సాధారణంగా ఇలా చేస్తారు: అందమైన అమ్మాయి/అబ్బాయి పేరుతో నకిలీ ప్రొఫైల్ మీ లైక్స్, పోస్టులు, కామెంట్స్ ద్వారా మీ మనస్తత్వంపై అధ్యయనం ప్రేమ / స్నేహం / వ్యాపార పరిచయం పేరుతో నమ్మకం పెంపకం



క్రమంగా వ్యక్తిగత వివరాలు, బలహీనతలు బయటకు లాగడం వీడియో కాల్స్, ఫోటోలు ద్వారా ప్రైవేట్ క్షణాల రికార్డింగ్

ఆపై పరువు, ఉద్యోగం, కుటుంబం పేరుతో బెదిరింపులు ప్రజలు ఎలా బలవుతున్నారు?

బాధితులు ఎక్కువగా చేసే తప్పులు:

తెలియని ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించడం ప్రొఫైల్ నిజమా కాదా అని ధృవీకరించకపోవడం ప్రేమ పేరుతో వ్యక్తిగత విషయాలు పంచుకోవడం ఆకర్షణకు లోనై వీడియో కాల్స్‌లో పాల్గొనడం బ్లాక్‌మెయిల్ మొదలైన తర్వాత పరువు భయంతో ఫిర్యాదు చేయకపోవడం

మొదట చిన్న మొత్తరొ తర్వాత పెద్ద మొత్తాలు పంపడం. కొన్ని భయంకర నిజాలు దాదాపు 90% హనీ ట్రాప్ కేసులు సోషల్ మీడియా నుంచే మోసగాళ్లు ఒంటరిగా కాదు ఉ గ్యాంగ్‌లుగా పని చేస్తారు బాధితుడి ఆర్థిక స్థాయిని బట్టి డిమాండ్లు ప్లాన్ చేస్తారు.

పోలీసులకు చెప్పే భయం నేరగాళ్లకు పెద్ద ఆయుధం టెక్ అవగాహన లోపం ం ఆన్‌లైన్‌లో భావోద్వేగాలు వెతకడం = ప్రమాదం ఒకసారి బంధిస్తే మానసికంగా పూర్తిగా కంట్రోల్ చేస్తారు

**జాగ్రత్తలు తీసుకోండి**

అన్నోన్ ప్రొఫైల్స్ ను బ్లైండ్ గా నమ్మకండి

పర్సనల్ చాట్స్ అబశ్రీశ్రీను పరిమితం చేయండి ప్రైవేట్ ఫొటోస్ / వీడియోస్ ఎట్టి పరిస్థితుల్లోనూ పంపకండి వీడియో కాల్స్ లో స్క్రీన్ రికార్డు ప్రమాదం గుర్తుంచుకోండి ప్రైవసీ సెట్టింగ్స్ అబశ్రీశ్రీను స్ట్రాంగ్ ఉ రెస్ట్రిక్టెడ్ గా ఉంచండి లొకేషన్, ఫోన్ నెంబర్, వర్క్‌ప్లేస్, ఫ్యామిలీ డీటెయిల్స్ షేర్ చేయవద్దు. ఏదైనా సుస్పెసియస్ అనిపిస్తే బ్లాక్ ఇమ్మీడియేట్లీ

**హనీ ట్రాప్‌లను తరిమికొడదాం**

సురక్షత డిజిటల్ సమాజం నిర్మిద్దాశీ కల్హేర్ యస్ఐ... రవి గౌడ్

# కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరుయాత్ర



## సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం

కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 8: కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం ఆరోపించారు. జనవరి 19 తేదీన జరిగే జిల్లా ర్యాలీలో కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచారు. గురువారం ప్రారంభమైన ప్రచార యాత్ర కొల్చారం మండలానికి ఉదయం చేరుకుంది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ .మల్లేశం మాట్లాడుతూ వామపక్షల పోరాటాల ఫలితంగా 2005 లో మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం రూపొందించి దీని ప్రకారము వ్యవసాయ కార్మికులకు సంవత్సరములో 100 రోజులు పని కల్పించాలి రోజుకు 307 రూపాయలు ఇవ్వాలి కానీ దేశంలో మొత్తం వ్యయం 90,% కేంద్రం 10% రాష్ట్రాలు భరించాలి. ఈ చట్టం ద్వారా కరువుల్లో కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి దొరికింది. కానీ ఈ పథకానికి ఏటా 2.5 లక్షల కోట్లు కేటాయించాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి ఎత్తివేయడా నికి ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. సమైక్య పోరాటశీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి దీనిని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించి పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు రక్షణ కల్పించాలని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే ఆందోళనల్లో కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలన్నారు, జనవరి 19న జరిగే కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, సభ నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం తెలిపారు.



## కడ్పల్ గ్రామ అభివృద్ధి పనులకోసం సమావేశం: సర్పంచ్ ఎం.విమల

సిర్గాపూర్ జనవరి 08(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ పంచాయతీ తొలి సమావేశం గురువారం నాడు సర్పంచ్ మల్లగారి విమల విట్టల్ రెడ్డి నూతన వార్డు సభ్యులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అందరు కలిసి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడదామని, ఒకే కుటుంబంగా కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేద్దామని మెంబర్లను తెలిపారు. 12 వార్డుల నీటి, మురికి కాలువలు, వీధి దీపాలు, ఇతర వాటిపై చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గూడూరి రమేష్, 12 వార్డులకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు.

## ఏదులాపూర్ శివారులో కుంటలో మునిగిన వ్యక్తి గాలింపు కొనసాగింపు,,



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 08; మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని ఏదులాపూర్ గ్రామ శివారులో ఉన్న తురుకోని కుంటలో ఓ వ్యక్తి మునిగిపోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఒడిశా రాష్ట్రానికి చెందిన పురు బోకర్ (50) అనే వ్యక్తి నిన్న రాత్రి చేపలు పట్టేందుకు కుంట వద్దకు వెళ్లిన తిరిగి రాకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. సమాచారం అందుకున్న శివంపేట పోలీసులు,ఫైర్ రెస్క్యూ సిబ్బంది గురువారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు.శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి స్వయంగా ఘటన స్థలాన్ని పరిశీలించి,సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలు క్లిష్టంగా మారినప్పటికీ, ఫైర్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో ముమ్మరంగా వెతకడం కొనసాగిస్తున్నారు.స్థానిక గ్రామస్తులు కూడా అధికారులకు సహకారం అందిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మునిగిపోయిన వ్యక్తి ఆచూకీ లభించగానే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

# విద్యలో మాయి కోడ్ పాఠశాల ఆదర్శం పౌష్టిక ఆహారం ఆరోగ్యానికి అమృతం సబ్ కలెక్టర్ ఉమా హారతి





నారాయణఖేడ్ జనవరి 8 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని మాయి కోడ్ ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారంపై ప్రధానోపాధ్యాయులు అక్బర్, గ్రామ సర్పంచ్ కర్ణం కృష్ణ నిర్వహించిన పౌష్టికారం పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిపాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ..... విద్యలో మాయి కోడ్ ప్రభుత్వ పాఠశాల ఆదర్శంగ తీర్చిదిద్దడం కోసం ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయమని, విద్యార్థులకు చిన్ననాటి నుండి నిత్యం తినే పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించడం ఉపాధ్యాయ బృందానికి అభినందించారు.ద్యార్థి దశ నుండి ఆహారం పై తెలుసుకోవడం చాల ముఖ్యం అన్నరు. ఆరోగ్యానికి పౌష్టిక ఆహారం అమృతంలా పనిచేస్తుంద న్నారు.పాఠశాలను కార్పోరేట్ తరహా విద్య బోధనలు విద్యార్థులను అందించి అన్ని రంగాలలో ఉత్తమ పౌరులుగా, జ్ఞానవంతులుగా, మేధావులుగా, తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖ అధికారులు. గ్రామ సర్పంచ్ కర్ణం కృష్ణ, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# సిద్ధాంతాల కోసం ప్రాణం పెట్టిన కార్యకర్తలకే టికెట్ రావాలి

## పోస్టులు కాదు- పార్టీ కోసం శ్రమించిన వారికి అవకాశం ఇవ్వాలి

## పార్టీని మోసిన భుజాలకు పదవి రావాల్సిన సమయం ఇది

## కొంపల్లి కార్పొరేట్ బరిలో జనసేన అగ్నిపథ యోధుడు టైగర్ నరేందర్ గౌడ్



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జనవరి 8** పార్టీ పేరు వినిపించకముందే, పదవుల ఆశ లేకుండానే, స్వార్థ రాజకీయాలకు దూరంగా జనసేన సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని నడిచిన యోధుడు టైగర్ నాలాచెరువు నరేందర్ గౌడ్. ఇప్పుడు కొంపల్లి కార్పొరేట్ బరిలో నిలవబోతున్నాని పత్రికా ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..జనసేన ఆవిర్భావం నాటి తొలి అడుగుల సాక్ష.సంగారెడ్డిలో జరిగిన తొలి జనసేన మీటింగ్‌లో జెండా కట్టిన మొదటి కార్యకర్త నేనని,సుమారు రూ.50,000 స్వంత డబ్బులతో జెండాల కొనుగోలు చేశానని,వెల్దుర్తి మండల కేంద్రంలోని భ్రమరాంబ సహిత మల్లికార్జున దేవాలయంలో ఐదు జిల్లాల స్థాయి చారిత్రాత్మక సమావేశం నిర్వహించానని, 500 మందికి స్వంత ఖర్చులతో భోజన ఏర్పాట్లు, నిజామాబాద్ జిల్లాలో సహకారం లేనప్పటికీ 500 మందికి క్యాటరింగ్, పార్టీ కోసం వెనకాడని నిబద్ధత,పవన్ కళ్యాణ్ పిలుపే ఆజ్ఞగా మారిన కార్యకర్తనని,జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ పిలుపుతో తెలంగాణ అంతటా అనేక సమావేశాలను తన భుజస్కంధాలపై మోసిన నాయకుడు.బీసీ వర్గాల పోరాటానికి చిరునామా,బీసీ సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం ముందుండే పోరాట శక్తి,యువతకు దారి చూపిన విద్యావేత్త,హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల స్థాపించి వందలాది యువతీ యువకులకు ఉపాధి కల్పించిన సామాజిక బాధ్యత గల నాయకుడు. పార్టీ కోసం ఖర్చు పెట్టిన చేతులకు అవకాశం ఇవ్వాలని, త్యాగం చేసిన కార్యకర్తలకు గౌరవం ఉండాలని,కొంపల్లిలో తొలి జనసేన జెండాను ఎగురవేస్తానన్నారు.పార్టీ కోసం ప్రాణం పెట్టే కార్యకర్తలకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, పవన్ కళ్యాణ్‌ను హృదయపూర్వకంగా వేడుకుంటున్నానని ఈ సందర్భంగా తెలిపారు.




# అనుమతులు లేకుండా వేసిన బోరును సీజ్

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

## తహసిల్దార్ శ్రీనివాస్ చారి

కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 8 : కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామం చెందిన తోశ్య కిష్టయ్య రాంపూర్ గ్రామ శివారులో గల సర్వే నంబర్ 378/1/1 విస్తీర్ణం ఏ.1-20 గుంటల భూమి కలదు. వ్యవసాయ భూమి పక్కన నెల్లి కృష్ణ బోరు వేశారని తోశ్య కిష్టయ్య తహసిల్దార్ కు అర్జీ సమర్పించారు. అర్జిని గ్రామంలో విచారణ చేయగా తోశ్య కిష్టయ్య పొలం నుండి నెల్లి కృష్ణ వేసిన వ్యవసాయ బోరుకు మధ్య దూరం 35 గజాలు దూరంలో అనుమతి లేకుండా బోర్ వేశారని తహసిల్దార్ శ్రీనివాస చారి తెలిపారు. వ్యవసాయ భూమిలో బోరు వేయడానికి ఎలాంటి అనుమతులు లేవని ప్రభుత్వ నిబంధన వాల్టా చట్ట ప్రకారం నెల్లి కృష్ణ వేసిన బోరును సీజ్ చేయబడింద న్నారు.ఎవరైనా దీనిని ఉపయోగించడానికి లేదా దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తే, అది నేర చర్యల కింద పరిగణించబడుతుందనీ తహాశిల్దార్ శ్రీనివాస చారి హెచ్చరించారు.